తేది 6.1.2018

# పత్రికా ప్రకటన

సంక్రాంతి పర్వదిన సందర్భంగా గంగిరెద్దుల ఆట ఆడించటము హిందూ సంస్కృతిలో ఒక వారసత్వ చిహ్నం. మరియు గంగిరెద్దుల ఆట మన తెలుగువారి సంప్రదాయం లో ఒక భాగము. కావున ఈ విధముగా వారసత్వం గా వస్తున్న ఆటకు హైదరాబాదు సిటీ పోలీసు తరపున ఎటువంటి ఆటంకము వుండదు. వారికి మా పూర్తి సహాయ సహకారాలు వుండును. పోలీసులు రహదారులపైన, చౌరస్తాల వద్ద బిక్షాటన చేస్తూ ప్రజలకు ఆటంకము కలిగిస్తున్న వారిని మాత్రమే అదుపులోనికి తీసుకుని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నాము. కాని గంగిరెద్దులు ఆడించేవారికి ఎలాంటి అపోహలు వద్దు, వదంతులు నమ్మవద్దు మీకు మా సిటీ పోలీసు తరపున పూర్తి సహాయ సహకారము వుంటుంది, వారసత్వంగా వస్తున్న ఈ ఆటను మీరు పూర్తి స్వేచ్ఛగా కొనసాగించవచ్చును. మీకు నగరములో ఏదైన ఇబ్బంది కలిగినచో కంట్రోల్ రూమ్ నెం. 100, లేదా 27852333 కు తెలుపగలరు, మీ సమస్యను వెంటనే పరిష్కరించటానికి ప్రయత్నిస్తాము.

వి.వి.శ్రీనివాస రావు,ఐపిఎస్,
కమిషనర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు సిటీ.